# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# కేంద్ర కమిటీ

**పత్రికా విజ్ఞప్తి**

**30 ఆగస్టు, 2022**

## జైలులో పాండు నరోటి మరణానికి కారకమయిన ఫాసిస్టు ప్రభుత్వాన్ని తీవ్రంగా గర్హించండి

దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు భాజపా నరేంద్ర మోదీ–అమిత్ షా ముఠా క్రూరత్వాన్ని, అమానవీయ వైఖరిని నాగ్ పూర్ జైలులో 2022 ఆగస్టు 26వ తేదీన పాండు నరోటి మరణం నగ్నంగా తేటతెల్లం చేస్తున్నది. ఈ 'హత్య'ను భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అత్యంత తీవ్ర పదజాలంతో గర్హిస్తున్నది.

ఆచార్య సాయిబాబాపై పెట్టిన కేసులో గఢ్ చిరోలి జిల్లా నుంచి అరెస్టయిన వారిలో పాండు నరోటి ఒకరు. ఈ కేసులో కోర్టు ఐదుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తప్పుడు కేసుకు, శిక్షకు వ్యతిరేకంగా మానవ హక్కుల సంఘాలు పోరాడుతూ వస్తున్నాయి. ఆచార్య సాయిబాబా పరిస్థితి గురించి అందరికీ తెలిసినదే. ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్న తరుణంలో పాండు నరోటి స్వైన్ ఫ్లూతో మరణించాడు.

ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలియజేయమని ఆయన కుటుంబ సభ్యులు జైలు అధికారులకు రాసారు. ఆయనకు తక్షణమే చికిత్స అవసరం అని ఆయన న్యాయవాదులు కోర్టుకు వెళ్లారు. మెరుగైన ఆసుపత్రికి తీసుకువెళ్లమని డాక్టర్లు జైలు అధికారులకు చెప్పారు. ఆయన మరణం తరువాత దినపత్రికల ద్వారా మాత్రమే వారికి విషయం తెలిసింది. ఆయన న్యాయవాది ఆకాశ్ సరోటేకు కూడా అధికారులు తెలియజేయలేదు. ఆరోగ్యం దేశ పౌరుల రాజ్యాంగపర మౌలిక హక్కు. పాండు మరణం రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య ఘోర ఉల్లంఘన. గతంలో ఫాదర్ స్టాన్ స్వామికి పార్కిన్ సన్స్ వ్యాధి కారణంగా అవసరం అయిన ఒక స్ట్రా ఇచ్చేందుకు కూడా జైలు అధికారులు నిరాకరించారు. ముంబయ్ జైలులో ఉన్న కామ్రేడ్ కిరణ్ కు పై దశలలో ఉన్న క్యాన్సర్ వ్యాధితో బాదపడుతూ నగరంలో ఒక హోస్పైస్ లో ఉన్న ఆయన సహచరి కామ్రేడ్ నర్మద గురించి తెలియజేసారు తప్ప ఆమెను కలిసేందుకు అనుమతి నిరాకరించారు. చివరకు ఆమె శవాన్ని చూసేందుకే ఆయనను తీసుకువెళ్లారు. దండకారణ్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా పని చేస్తున్న వీరిద్దరూ 2019 జూన్ నెలలో అరెస్టయ్యారు. దీనిని బట్టి భారత రాజ్య క్రూరత్వం అర్థం చేసుకోవచ్చు.

దేశంలో ఈ రకంగా ఉన్న పరిస్థితులలో పౌరుల యావత్తు ప్రజాస్వామిక, మౌలిక హక్కులకు సంబంధించిన చట్టాలను, ప్రభుత్వాలు నియమించిన మానవ హక్కుల కమిషన్ లను పశ్నించాలి. దేశ పౌరులు భారత రాజ్య ఈ అనాగరిక, పాశవిక వైఖరిని బలంగా వ్యతిరేకించవలసిన సమయం ఆసన్నమైంది. గత సంవత్సరం మరణించిన స్టాన్ స్వామి, ఈ సంవత్సరం మరణించిన పాండు నరోటిల తరువాత వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతున్న సాయిబాబా అటువంటి పరిస్థితికి చేరుకోకుండా చూడడం నేటి అవసరం.

భారత జైళ్లల్లో ఖైదీల గురించి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయవలసిందిగా కేంద్ర కమిటీ దేశంలో, ప్రపంచంలో యావత్తు పీడిత వర్గాలు, సెక్షన్ లు, ప్రజాస్వామికవాదులు, దేశభక్తులు, ఆదివాసీ ప్రజల శ్రేయోభిలాషులు, యావత్తు విప్లవ, ప్రజాస్వామిక, మానవ హక్కుల, ఆదివాసుల సంఘాలను కోరుతున్నది. సెప్టెంబరు 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఐసీఎస్ పీడబ్ల్యూఐ పిలుపు మేరకు జరగనున్న ఆక్షన్ వీక్ లో ఈ విషయాన్ని గురించి బలంగా నొక్కి చెప్పమని కోరుతున్నది.

Abhay

**అభయ్**

**అధికార ప్రతినిధి,**

**కేంద్ర కమిటీ**